నిలిపివేసిన సర్వీసులను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - పలాస : పలాస ఆర్టీసీ డిపోలో సుమారు 30 ఎక్స్ ప్రెస్ సర్వీసులతో పాటు పల్లె వెలుగు బస్సులను గత కొంతకాలంగా నిలిపివేశారని వాటి సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలని డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎంఏ రాజు, కార్యదర్శి ఎడి కుమార్‌లు డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం డిపో గేట్ ఎదురుగా కార్మికులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యం స్పందించి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేఎం రావు, వి దామోదర్ లతో పాటు సుమారు 70 మంది కార్మికులు పాల్గొన్నారు.

గత ఐదేళ్లలో ప్రజాసమస్యలు గాలికి వదిలేసిన వైసీపీ

ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజాసమస్యలు, రాష్ట్ర అభివృద్ధి గాలికి వదిలేశారని టిడిపి ఎమ్మెల్యే గుండు శంకర్ అన్నారు. నగరం లోని విశాఖ ఏ కాలనీ లోని తన కార్యాలయం లో బుధవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల సమస్యలను సాదరంగా వింటూ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ సానుకూలకంగా పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా వైసిపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా గాలికి వదిలేసిందని చెప్పారు. ప్రజల నుంచి పెద్ద ఎత్తున సమస్యలకు సంబంధించిన వినతులు రావడమే ఇందుకు కారణం అని వివరించారు. నియోజకవర్గంలోని కార్పొరేషన్, గ్రామాల పరిధిలో కనీసం మౌలిక సదుపాయాల కల్పనను కూడా గత ప్రభుత్వం మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. పరిష్కారం మాట అటు ఉంచితే కనీసం గత ఐదేళ్లలో ప్రజా సమస్యలు వినేనాధుడు కూడా కరువ య్యాడని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు తమ సమస్యలు అధికారులకు పాలకులకు విన్నవించు కుంటున్నారన్నారు.డ్వాక్రా మహిళలను, ప్రజలను, వృద్ధులను, ఇబ్బందులకు గురిచేసి సమావేశాలకు రప్పించి గేట్లు వేసి నిర్బంధించి ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసేదేమీ లేదని చెప్పారు. జిల్లా పర్యటనకు గతంలో జగన్ వచ్చినప్పుడు నగరంలోని అన్ని రోడ్లను పోలీసులు మూసి వేసారని, ప్రజలు రోడ్లపైకి వచ్చేందుకు కూడా అనేక ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటించి నప్పుడు ప్రజలు స్వేచ్ఛగా రోడ్లపై తిరుగుతూ తమ పనులు చేసుకున్నారని ఇది గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడా అని వివరించారు. పెన్షన్లు, ఇల్లు, రోడ్లు డ్రైనేజీలు తదితర సమస్యలతో ప్రజలు నిరంతరం తనను కలుసు న్నారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి శ్రీకాకుళం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని చెప్పారు.

ఒక వ్యక్తికి మూడు మద్యం బాటిల్స్ మాత్రమే విక్రయించాలి

ఎక్సైజ్ సిఐ కే. బేబీ

విశాలాంధ్ర - సోంపేట : మద్యం దుఖాణాలులో ఒక వ్యక్తికి మూడు బాటిల్స్ మాత్రమే విక్రయించాలని, లేకుంటే చట్ట పరంగా సంబంధిత లైసెన్స్‌దారునికి చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ కే.బేబీ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం సోంపేట ఎక్సైజ్ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సోంపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో సోంపేటకు 5, మందసకు 5, కంచిలి మండలానికి 2 మద్యం దుకాణాలకు రాష్ట్ర ప్రభుత్వం లైసెన్స్ మంజూరు చేయడం జరిగిందని మద్యం షాపుల వద్ద బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించకూడదని ఆమె హెచ్చరించారు.బెల్ట్ షాప్‌లు నిర్వహిస్తే మద్యం విక్రయించిన సంబంధిత లైసెన్స్ దారునికి మొదటి విడతగా ఐదు లక్షలు జరిమానా ఉంటుందని రెండవసారి పునరావృతమైతే ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సోంపేట మండల పరిధిలో అధిక సంఖ్యలో నాటు సారా తయారీ అవుతుందని నాటు సారా తయారుచేసిన విక్రయాలు జరిపిన చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆమె తెలియజేశారు. ప్రస్తుతానికి మద్యం దుకాణాల వద్ద మద్యం సేవించేందుకు పర్మిట్ రూములకు ప్రస్తుతానికి అనుమతులు లేవని ఈ విషయాన్ని వినియోదారుడు గమనించాలని సూచించారు. 99 రూపాయలకు మద్యం బాటిల్ విక్రయించినప్పుడు కచ్చితంగా వినియోదారుడు వంద రూపాయలు ఇచ్చేటప్పుడు రూపాయి ఇచ్చి తీరాలని లేకుంటే వినియోదారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చర్యలు ఉంటాయని ఈ విషయాన్ని గుర్తించాలని లైసెన్స్ దారులకు సూచించారు. మద్యం దుకాణాలు వద్ద ఎక్సైజ్ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన మద్యం బాటిల్ ధరలు పట్టికను పరిశీలించి సంబంధించిన ధరలకే మద్యం సీసాలు వినియోగదారుడు కొనుగోలు చేసుకోవాలని ఆమె సూచించారు. ఒడిస్సా మద్యంతో పాటుగా, నాటు సారా విక్రయించిన తయారు చేసిన, బెల్ట్ షాపులు నిర్వహించిన ఎక్సైజ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని, సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్‌ను మద్యం దుకాణాల వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని సూచించారు. సారా రహిత సమాజమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆమె తెలియజేశారు. 21 ఏళ్ళు లోపు పిల్లలకు మద్యం విక్రయించకూడదని ఆమె దుకాణదారులకు హెచ్చరించారు.

వెలుగు సంస్థ వీఓఏలకు ఏడు నెలలుగా వేతనాలు లేవు

విశాలాంధ్ర - కొత్తూరు : మహిళా సంఘాల బలపడడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెలుగు సంస్థలో పని చేస్తున్న వి.ఓ.ఏ ఉద్యోగులకు 7 నెలలుగా జీతాలు లేవు వారి. కుతంబాలు ఆర్థిక ఇబ్బందులూ పడుతున్నారు తక్షణమే జీతాలు చెల్లించాలని, ఉద్యోగభద్రత కల్పించాలని. కోరుతూన్నారు రాష్ట్ర వ్యాప్త పిలుపు లో బాగంగా కొత్తూరు మండల మహిళా సమైక్య కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యానిమేటర్ల యూనియన్ అద్యక్ష, కార్యదర్శులు. సతివాడ బాలామణి. గొర్లె శ్రీనివాస రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యాని మేటర్లు 3.సంత్సరాలు. కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి. కొత్త విఓఏ లకు వేతనాలు చెల్లించాలి. అన్నారు. సి.బి.ఓ. హెచ్.ఆర్ పాలసీ అమలు చేయాలి.15 సంఘాల లోపు ఉన్న విఓఏలకు వేతనాలు చెల్లించాలి.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. విఓఎల మెర్జ్ వలన ఉపాధి కోల్పోయిన విఓఎ లకు నష్ట పరిహారం ఇవ్వాలి. విఓల మెర్జ్ ఆపాలి, అన్ని రకాల బకాయిలు చెల్లించాలి.మహిళా మార్టులలో సరకుల కొనుగోలుకై బలవంతపు టార్గెట్లు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలి.యాప్ లు వర్క్ కోసం 5 జి మొబైల్ ప్రభుత్వమే ఇవ్వాలి. వేతనాల చెల్లింపు చేయాలని డిమాండ్ చేశారు. యాని మేటర్లు ధర్నాకు ఎ.పి.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు. సిర్ల. ప్రసాద్ మద్దతు తెలియ జేసారు. ఈ దర్నా కార్యక్రమంలో యాని మేటర్లు యూనియన్ నాయకులు. బిల్లింగి. బెనర్జీ. పి.చిన్నమ్ముడు.జి.ధనలక్ష్మి. డి.జయంతి. డి.మణికుమారి. చందు.సుమ. శ్రావణి. స్వాతి. పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోండి...

టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి

విశాలాంధ్ర - టెక్కలి : సరికొత్త హంగులతో, వినియోగ దారులకు మెరుగైన సేవలు అందించేందుకు గాను టెక్కలి యూనియన్ బ్యాంకు బ్రాంచ్‌ను నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఆదునీకరించారు. ఈ శాఖ ను టెక్కలి ఆర్డిఓ ఎం.కృష్ణమూర్తి బుధవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో వినియోగ దారులకు అన్ని రకాల సేవలుసత్వరమే అందించేందుకు యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ ను ఆధునిక రించారన్నారు. ఈ సేవలను వినియోగదారులు అందరూ సద్వినియోగం చేసుకో వాలన్నారు. ప్రభుత్వ రుణాలు, రాయితీలు అందించడంలో యూనియన్ బ్యాంక్ ముందంజలో ఉండేందుకు కృషి చేస్తుందని శ్రీకాకుళం జిల్లా యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ వెంకట తిలక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం సూర్యకిరణ్, యూనియన్ బ్యాంక్ టెక్కలి బ్రాంచ్ మేనేజర్ సంతోష్ కుమార్, బ్యాంక్ వినియోగదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంట మార్పిడితోనే భూమి సారవంతం

వ్యవసాయ అధికారి బడగల దుర్గాప్రసాద్

విశాలాంధ్ర - కవిటి : పంట మార్పిడితోనే భూమి సారవంతం అవుతుందని మండల వ్యవసాయ అధికారి బి.దుర్గాప్రసాద్ అన్నారు. ఈ మేరకు బుధవారం వరక గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బడగల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ భూమి యొక్క సారాన్ని పరిరక్షించు కోవాలని, భూసార పరీక్ష కార్డులు వచ్చిన ఫలితాలు రైతులకు వివరించారు. భూమి సారవంత%శీ%గా ఉండడానికి పశువులు ఎరువు, పచ్చిరొట్ట పైరు పెంచడం వలన నేలను సారవంతంగా ఉండేటట్లు చేయునని, పంట మార్పిడి అంటే పెసర, మినుము, పిల్లిపెసర పంటలు వేయడం ద్వారా నేల సారవంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు జగదీష్, వీఆర్వో కుర్మరావు, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, సర్పంచ్ ప్రతినిది శ్రీకాంత్ పురియ, మహేష్ జెన్న, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం బుడితి గ్రామానికి చెందిన డాక్టర్ మెండ యయాతి బుధవారం మరణించడంతో ఆయన కుటుంబానికి స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి బుధవారం సాయంత్రం పరామర్శించారు. నియోజకవర్గంలో అనేకమంది పెద్ద కుటుంబాలతో స్నేహం గల వ్యక్తి అందరు వద్ద మనల్ని పొందిన వైద్యాధికారిగా యయాతిపేరు ప్రఖ్యాతులు సంపాదించారని ఎమ్మెల్యే రమణమూర్తి ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు ఆయన బంధువు పొన్నాల సీతారాం నాయుడు, డాక్టర్ మెండ ప్రవీణ్, స్థానికులు పలువురు నేతలు పాల్గొన్నారు.

ప్రమాదానికి గురైన సర్పంచ్‌ని పరామర్శించిన అధ్యక్షుడు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం వడ్డివాడ పంచాయతి సర్పంచ్ గుట్ల మల్లేసు, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో, టెక్కలి నియోజకవర్గం సర్పంచుల సంఘం అధ్యక్షులు వంగ అసిరినాయుడు బుదవారం పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు సంతబొమ్మాళి మండల బిసి సెల్ అధ్యక్షులు మోడి రామ చంద్ర రెడ్డి, చిన్నతుంగాం పంచాయతీ సర్పంచ్ శిమ్మ గోవిందరావు, గోవిందపురం ఎంపీటీసీ సభ్యులు మెండ త్రినాధ రావు (సాయిరాం), మండల తెలుగుయువత అధ్యక్షులు కూచెట్టి భానుప్రకాష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామసభల ద్వారా భూ సమస్యలు పరిష్కారం

ఎమ్మెల్యే రమణమూర్తి

విశాలాంధ్ర - జలుమూరు : భూ సమస్యల పరిష్కారం కోసమే కూటమి ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నదని నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. సారవకోట మండలం అంగూరు గ్రామంలో బుధవారం జరిగిన రెవిన్యూ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు సర్వేలో జరిగిన లోపాలు ఎక్కడైనా ఉన్నట్లయితే రైతులు దరఖాస్తులు చేసుకోవాలని వాటిని సత్వరమే పరిష్కరి స్తామని తెలిపారు. రీ సర్వేలో పొరపాటున సరిదిద్దు కునేందుకు రెవెన్యూ సభలో నిర్వహిస్తున్నట్లు అన్నారు. గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టం తెచ్చి భూ యజమాని నుంచి భూమిని కాజేసేందుకు ప్రణాళిక తయారు చేసిందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో వెళ్లి సర్వేలు నిర్వహించాలని చిత్తశుద్ధితో అధికారులు పనిచేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన్ని తేజ్ కుమార్, స్థానిక సర్పంచ్ ప్రతినిధి చీటీ రమణ, తాసిల్దార్ కే.జయలక్ష్మి, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో ముద్దాడ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలంలోని ముద్దాడ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు అంతర్జాతీయ చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ కనబరిచారు. హైదరాబాద్‌కు చెందిన కాసుల చిత్రకళ అకాడమీ అధినేత్రి కాసుల పద్మావతి ఆధ్వర్యంలో ఆన్లైన్లో నిర్వ హించిన అంతర్జాతీయ చిత్రకళ పోటీల్లో (రామాయణం అంశంపై) పాల్గొన్న 15 మంది విద్యార్థులు ప్రశంసా పత్రాలు అందు కున్నారు. అలాగే ఇందులో బలగ సిద్ధూ. నూలు చైతన్య వెలినాటి ధరణి, లిపి శ్రీవల్లిలు కాంస్య పథకాలు అందు కున్నారని పాఠశాల ప్రధానో పాధ్యాయుడు మణిపాత్రుని నాగేశ్వరరావు తెలిపారు. విద్యార్థుల ప్రతిభ పట్ల విద్యాకమిటీ చైర్పర్సన్ కర్రి నీలవేణి అభినందించారు.

8న జడ్పీ స్థాయి సమావేశాలు

జిల్లా పరిషత్ సి.ఈ.ఓ వెల్లడి

విశాలాంధ్ర - శ్రీకాకుళం: జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు ఈ నెల 8న నిర్వహించ నున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎల్ ఎన్ వి శ్రీధర్ రాజు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన జారీచేశారు. ఈ నెల 8తేదీ శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10.00 గం.లకు స్థాయి సంఘాల సమావేశం ప్రారంభం అవుతాయన్నారు. ఉదయం 10.00 గం.లకు 2వ స్థాయి, 11.00 గం.లకు 4వ స్థాయి, మధ్యాహ్నం 12.00 గం.లకు1వ స్థాయి సంఘం సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 1.00 గం.లకు 7వ స్థాయి, 3.00 గం. లకు 6వ స్థాయి, సాయంత్రం 4.00 గం.లకు 3వ స్థాయి, సాయంత్రం 5.00 గం.లకు 5వ స్థాయి సంఘ సమావేశాలు జరగనున్నట్లు ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

సభ్యుల వివరాలు సక్రమంగా నమోదు చేయాలి

మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు

విశాలాంధ్ర - పలాస : ప్రొఫైలింగ్ యాప్‌లో స్వయం సహాయక సభ్యుల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నడిపేన రామారావు అధ్యక్షతన మెప్మా సిబ్బందికి స్వయం శక్తి సంఘాల ప్రొఫైలింగ్ యాప్ సంబంధించి నిర్వహించిన శిక్షణా తరగతులలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బల్ల గిరిబాబు మాట్లాడుతూ ఈ ప్రొఫైలింగ్ యాప్‌లో స్వయం సహాయక సంఘ సభ్యుల పూర్తి వివరాలను నమోదు చేయాలని, సంఘాలను బలోపేతం చేయడం ద్వారా మహిళా శక్తిని ఇనుమడింపు చేయాలని పిలుపునిచ్చారు. కమిషనర్ రామారావు మాట్లాడుతూ ఈ యాప్‌లో రోజుకు రెండు సంఘాల సభ్యుల అన్ని వివరాలను నమోదు చేయాలని చెప్పారు. సమీప భవిష్యత్తులో ఈ సంఘల కార్యక్రమాలన్నీ ఈ యాప్ ద్వారా ఆన్లైన్‌లో కొనసాగుతాయని అందువలన సభ్యుల అన్ని వివరాలను నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎంఎం మోహన్, సిఓలు సిఎల్ఆర్పిలు మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే రమణమూర్తి

విశాలాంధ్ర - జలుమూరు : మహిళా అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. మహిళలకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్న గ్యాస్ సిలిండర్ కంపెనీ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సారవకోట మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేయాలని నిరంతరం కృషి చేస్తున్నారని, దీపం రెండు ద్వారా పేద మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు అందజేయడం జరుగుతుందని అన్నారు. 2014 19 సంవత్సరంలో కూడా దీపం పథకం కింద పేద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ అందించడం జరిగిందని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం దీపావళి పండుగ కానుకగా ఈ ఉచిత పథకాన్ని అందజేసిందని అన్నారు. గ్యాస్ బుక్ చేసుకుని లబ్ధిదారులకు సిలిండర్‌కు హెచ్చించిన సొమ్ము 24 నుండి 48 గంటల్లో వ్యక్తిగత ఖాతాల్లో జమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిన్నాల కూర్మి నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్, ఎంపీడీవో కృష్ణమోహన్, తాసిల్దార్ కే జయలక్ష్మి, పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 107 మంది ఎంపిక...

విశాలాంధ్ర - టెక్కలి : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జెకెసి మరియు అంజనాస్ ఫౌండేషన్ ఛైర్మన్ నవీన్ బచ్చు ఆధ్వర్యంలో బుధవారం జాబ్ మేళా నీ నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో ఫాక్స్ కాన్ ఆపిల్ మొబైల్ అసెంబ్లింగ్ యూనిట్, ష్నీడర్ ఎలక్ట్రికల్ కాంపో నెంట్స్, ప్రీమియర్ ఎనర్జీ సోలార్ ప్యానల్, టాటా ఎలక్ట్రానిక్ ఐఫోన్ అసెంబ్లింగ్ యూనిట్లు పాల్గొన్నాయి. అయితే ఈ జాబ్ మేళా ఇంటర్వ్యూలలో 154 మంది హాజరు కాగా, అందులో 107 మంది ఎంపికైనట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ల్యూక్ పాల్, బి.ఝాన్సీ రాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

బేషరతుగా సానిటరీ మేస్త్రీలను విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : నగర పాలక సంస్థ లో పనిచేస్తున్న శానిటరీ మేస్త్రి లను రాజకీయ వేధింపులతో విధులు నుంచి ఆపడం అన్యాయం అని మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు టీ. తిరుపతి రావు, ప్రధాన కార్యదర్శి కళ్యాణి. అప్పలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చాలా కాలంగా విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారని వారి పైన ఏ విధమైన ఫిర్యాదులు రాలేదు అని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రాజకీయ వేధింపులతో పెదలపు.మోహన్ కృష్ణ, పెసల.రాము, అల్లు. ఉపేంద్ర రావు లను ఆకరణగా విధులు నుంచి నిలిపివేయడం అన్యాయం అని ఎటువంటి షోకాజ్ నోటీసులు కానీ మెమో కానీ లిఖితపూర్వకంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఈ విధమైన రాజకీయ వేధింపులు ఆపకపోతే మున్సిపల్ కార్మికులు అందరినీ ఐక్యం చేసి రానున్న రోజుల్లో పోరాటం ఉధృతం చేస్తామని మున్సిపల్ యంత్రాంగాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి ల సంఘం అధ్యక్షుడు ముద్దాడ.రామారావు, మున్సిపల్ నాయకులు జె.గురుమూర్తి, ఎన్.పార్థసారథి, ఆర్.గణేష్, కళ్యాణి.రామచంద్ర, తారక, సోగ్గాడు, తిరుమల, రసూల్, సరస్వతి, లక్ష్మి, రమణమ్మ, గంగమ్మ, దుర్గమ్మ, క్లాప్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు బలగ.తేజ, మేస్త్రి లు షణ్ముఖరావు, కలగ.జగదీష్, అల్లు. రవి, దేవి తదితరులు పాల్గొన్నారు.

12న బీఆర్‌ఎయూలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : యువతలోని ప్రతిభాపాటవాలను వెలికితీసేందుకు నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో ఈ నెల 12న జిల్లా స్థాయి యువ ఉత్సవ్ నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఉత్సవ్లో 7 కేటగిరీల్లో పోటీలు జరుగుతాయని ఉత్సవ్ చైర్పర్సన్, వర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.అనూరాధ తెలిపారు. ఈ జిల్లాలకు చెందిన 15-29 ఏళ్లలోపు గల యువతీయువకులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. ప్రతి విద్యార్థి ఒక కేటగిరీలోనే పాల్గొనాల్సి ఉంటుందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగంలో నూతన ఆలోచనలు పేరిట నిర్వహిస్తున్న రెండు పోటీల్లో వ్యక్తిగతంగా, అలాగే ఐదుగురు సభ్యులు బృందంగా పాల్గొనవచ్చని చెప్పారు. ఆజాద్ కా అమృత్ మహోత్సవ్లో భాగంగా పంచప్రాణి అంశంపై పద్యం, చిత్రలేఖనం కేటగిరీలో యువ కళాకారులకు పోటీలు, ఇదే అంశంపై జరిగే ఫోటోగ్రఫీ.వక్తృత్వ పోటీలు జరుగుతాయని తెలిపారు. పది మంది సభ్యులుగా బృందం జానపద నృత్య ప్రదర్శనలో పాల్గొనవచ్చని చెప్పారు. ఈ పోటీల్లో పాల్గొనేవారికి క్యాంపస్లో భోజన, వసతి కల్పిస్తామని, ఎలాంటి టీఏలు, డీఏలు చెల్లించరని చెప్పారు. ఆధార్కార్డు జిరాక్స్ కాపీతో ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబలు.91330 95645, 63045 20703కు. అలాగే డీవైసీ డాట్ శ్రీకాకుళం ఎట్ ది రేట్ జి మెయిల్ డాట్ కామ్‌కు మెయిల్ ద్వారా సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎయూ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని, నెహ్రూ యువకేంద్రం అధికారి కె.వెంకట ఉజ్వల్ పర్యవేక్షిస్తారని చెప్పారు. ఈ పోటీల్లో విజేతలకు నగదు బహుమతి అందజేయడంతో పాటు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికచేస్తారని చెప్పారు.

కిడ్నీ రోగికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం పొడియా పుట్టుగ గ్రామంలో జలంత్ర రాధ అనే మహిళ తీవ్ర కిడ్నీ వ్యాధితో బాధపడుతుండడంతో నిరుపేదరాలు, ఒంటరి మహిళ కావడంతో వైద్య ఖర్చులు కోసం బుధవారం కవిటికి చెందిన ఎస్జి ఎఫ్ సభ్యులు రూ.10 వేలు ఆర్థిక సాయం అంద జేశారు. మరింత మంది దాతలు, స్వచ్ఛంద సంస్థలు బాధితురాలను ఆదుకోవాలని ఎస్‌జిఎఫ్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్జి ఎఫ్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కళారాధనతో సంస్కృతి పరిరక్షణ

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : సాంప్రదాయ కళలను బ్రతికించుకుంటూ వాటిని భవిష్యత్ తరాలకు చేరవేయడం గొప్ప కార్యక్రమం అని ఆల్ ఇండియా కళారంగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ తిప్పన ధనుంజయ తదితరులు అభిప్రాయపడ్డారు. మండలంలో టి.బరంపురం శ్రీ సీతారామలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా తిప్పన ధనుంజయ దంపతుల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేకాభిషేకాలు, అష్టోత్తరపూజలతో పాటు స్వర నీరాజనం కార్యక్రమాన్ని చేపట్టారు. నియోజకవర్గ స్థాయి కళాకారులతో కార్తీక సమారాధాన నిర్వహించగా సుమారు 100 కళాకారులు స్వరార్చన నిర్వహించారు. ప్రముఖ వైయోలిన్ విద్వాంసులు ఎన్ని దేవరాజుకు శ్రీమహతి సంస్కృతిక కళా సేవా సంస్థ ఘనంగా సత్కరించింది. సంస్థ ప్రధాన సలహాదారులు కాతిల నరసింహ మూర్తి, అధ్యక్షులు రంగాల జానకిరామ్, గౌరవ అధ్యక్షులు గొనవ లక్ష్మణ మూర్తి, గ్రామ సర్పంచ్ కారింగి త్రినాథ్, సలహాదారులు బోర రామారావులు నియోజకవర్గ కళాకారులతో కలిసి సనానించి జ్ఞాపికను అందజేసారు. అనంతరం అన్న సంతర్పణ జరిపారు.

విద్యుత్ భారాలు ప్రజలపై మోపడం దుర్మార్గపు చర్య

న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు

విశాలాంధ్ర - పలాస : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల కాలంలోనే ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తుందనేది స్పష్టమైందని 'ట్రూ ఆఫ్ చార్జీలు' పేరుతో ప్రజల పైన భారాలను వేయడానికి సిద్ధపడిందని ఇది అత్యంత దుర్మార్గమైనదని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు మండిపడ్డారు బుధవారం పలాస సూది కొండ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ట్రూ ఆఫ్ చార్జీల పేరిట వినియోగదారుల నుంచి 6072 కోట్లు అదనపు విద్యుత్ బిల్లులు వసూళ్లకు రాష్ట్ర ప్రభుత్వం ఒడిగట్టడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. నిత్యావసర వస్తువులు ధరలన్నీ నింగిన తాకి సాధారణ మధ్యతరగతి ప్రజలు జీవించడమే కష్టంగా మారుతున్న కాలంలో 2022-23లో వాడుకున్న కరెంటుకు ఇప్పుడు వినియోగదారుల నుంచి బిల్లు వసూలు చేయడానికి అనుమతించాలని విద్యుత్ పంపిణీ సంస్థలు కోరడం వింతగొల్పుతోందని అన్నారు. చార్జీలు పంపు విషయమై ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి ఏపీఈఆర్సిని కోరన వెంటనే బహిరంగ విచారణ తతంగం ముగించి ట్రూ కాప్ చార్జీల వసూళ్లకు అనుమతిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం సమంజసం కాదన్నారు.తాము అధికారంలోకొస్తే విద్యుత్ బిల్లులు నియంత్రిస్తామని సోలార్ పథకం ద్వారా బిల్లులు భారం తగ్గిస్తామని టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు హామీ ఇచ్చిందని, దీనిని మరచి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు మోసం చేయడం సరైనది కాదన్నారు. తక్షణమే ట్రూ ఆఫ్ చార్జీలు సంహరించుకోవాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని లేని ఎడల ప్రజల్లోకి వెళ్లి ప్రజా ఉద్యమాలు ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచే కార్యక్రమాలకు చేపడతామని తెలిపారు. సమావేశంలో ఐఎఫ్‌టియు జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు మామిడి భీమారావు పాల్గొన్నారు.

హెచ్చరిక

శ్రీ గౌరవ (4వ అదనపు) జిల్లా కోర్టు జడ్జీ వారు (శ్రీకాకుళం) కొత్తూరు గ్రామ కాపురస్థులైన శ్రీమతి గోగుల విజయలక్ష్మి, గోగుల వరప్రసాద్‌నాయుడు జన ఇరువురూ వైపునకు కొత్తూరు ఆర్.ఓ.ఆర్. యందున గల (పుంజ) నంజ వారి అవిభక్తపు కుటుంబమునకు సంబంధించినవిగా సుమారు ఎ.35.66 సెంట్లుకు సంబంధించి అందు భాగమై ఉన్న జి.ఎమ్.ఆర్ షాపింగ్ కాంప్లెక్స్, (హరి:ఓం కళ్యాణమండపం) జి. రామారావునాయుడు షాపింగ్ కాంప్లెక్స్

కర్లెమ్మ ఆర్.ఓ.ఆర్ యందున గల సుమారు	ఎ.16.58 సెంట్లు
పారాపురం ఆర్.ఓ.ఆర్ యందున గల సుమారు	ఎ.2.53 సెంట్లు
పులిపుట్టి ఆర్.ఓ.ఆర్ యందున గల సుమారు	ఎ.1.98 సెంట్లు

సదరు ఆస్తులకు సంబంధించి ఇంజక్షన్ ఉత్తర్వులు ఐ.ఎ.నెం. 473/2023, ఒరిజినల్ సూట్ ఒ.ఎస్.54/2023 అనుమతులు మంజూరు చేసియున్నందున అందునగుర్చి శ్రీ గౌ॥కోర్టువారి విచారణలో ఉన్నందున ఇతరులు ఎవ్వరూ ఎటువంటి అన్యాక్రాంతములకు పాల్పడరాదని, పాల్పడే ప్రయత్నాలు జరిపితే శిక్షార్హులు కాగలరని యిందుమూలంగా హెచ్చరిక చేస్తూయున్నాను.

తేది : 06-11-2024

S. RUDRA SEKHARA RAO
ADVOCATE
Door No. 2-21-22, Ilisipuram
Near Forest Office Wall, One Way Traffic Road
SRIKAKULAM - 532001.

కిడ్నీ వ్యాధిగ్రస్తునికి పరామర్శించిన ఎమ్మెల్సీ దువ్వాడ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం కాకరపల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త ముడిదాన సింహాచలం కుమారుడు కిడ్నీ బాధితుడు కి ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు బుదవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వ్యాధికి సంబంధించిన పూర్వపరాలు వ్యాధిగ్రస్తులు తండ్రి అయిన ముడి దాన సింహాచలం కు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి, వైద్యాధికారులతో మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిగ్రస్తుడైన బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను కోరారు. అనంతరం కిడ్నీ వ్యాధిగ్రస్తులు తల్లిదండ్రులకు నగదును ఇచ్చి ఆర్థిక సహాయం చేశారు. అలాగే ఇకముందు కిడ్నీ బాధితునికి అండగా ఉండి అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమం లో సంతబొమ్మాళి ఎంపీపీ సభ్యులు మేరుగు.అప్పారావు, బోరుభద్ర ఎంపీటీసీ సభ్యులు జయ చిన్నారావు, కాకరాపల్లి వైసీపీ నాయకులు వీస.పాపారావు, ,పల్లి.సింహాచలం, కార్యకర్తలు అభిమానులు పాల్గోన్నారు.

8న నరసన్నపేటకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ రాక

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఈ నెల 8న శుక్రవారం శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం పర్యటించ నున్నారు. సంబంధిత కమిషన్ ప్రధాన కార్యాలయం గుంటూరు జిల్లా మంగళగిరి నుండి విడుదల చేశారు. మంగళగిరి నుండి గురువారం రాత్రి రోడ్ మార్గాన బయలుదేరనున్న ఆయన శు క్రవారం ఉదయం నరసన్నపేట కు చేరుకోనున్న ఆయన ఉదయం 10 గం.లకు ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ లో ఆర్టీసీ యాజమాన్యం నూతనంగా ఏర్పాటు చేసిన తల్లిపాలు కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. 11 గం.లకు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బాల్య వివాహాలు నిర్మూలనలో వివిధ శాఖల అధికారుల సమన్వయంపై జరగనున్న సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.30 ని.లకు మండల పరిషత్ సమావేశ మందిరంలో బాలల హక్కుల పరిరక్షణలో స్థానిక ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల పాత్రపై జరగనున్న సమావేశంలో పాల్గొంటారు. భోజన విరామానంతరం ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేయనున్నట్టు తెలిపారు. అనంతరం రోడ్ మార్గాన మంగళగిరికి తిరిగి పయనం కానున్నారు.

అపార్ డేటాను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలి

విశాలాంధ్ర - నరసన్నపేట : అపార్ డేటాను త్వరితగతిన ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని సమగ్ర శిక్ష, ఐఈ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్, ఉమా, జీసిడిఓ, నీరజ అన్నారు. బుధవారం స్థానిక ఎంఈవో కార్యాలయంలో క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్స్‌తో, కార్యాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అపార్ డేటాను అప్‌డేట్ చేయటమే కాక, సిసిఈ మార్క్స్ ఎంట్రీ, మెగా పేరెంట్స్ మీటింగ్ స్కూల్ లెవెల్ జరిపించాలని తెలిపారు. అలాగే యుడిఐఎస్ఈ ప్లస్‌లో ఈవి, జీపిలు అప్‌డేట్ చేసి ఉండాలన్నారు. ఆన్‌లైన్‌లో ఏమైనా సమస్యలు వున్నట్లయితే సమగ్ర శిక్ష కార్యాలయ అధికారికి తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-1,2, యు.శాంతారావు, పి.దాలినాయుడు, కార్యాలయ సిబ్బంది వున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - టెక్కలి : 68వ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ అండర్-17 అండర్-19 సెపక్ తక్రా అండర్-17 పోటీలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పొలం భవాని శంకర్, బగడ ఉదయ్ చరణ్ తేజ్, లావేటి మణికంఠ(అండర్-19) సత్తార్ కిరణ్ కుమార్, వాకా మూరి యోగి (అండర్ 17) ఉప్పాడ ప్రభాస్, చిరంజీవి ప్రధానో అండర్-17 సెపక్ తక్రా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి , ఏలూరు లో మరియు కర్నూలు లో జరుగుతున్న పోటీలకు శ్రీకాకుళం జిల్లా జట్టు తరఫున విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో కూడా మంచి ప్రతిభ చూపించాలని రామిరెడ్డి,జగ్గమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

సర్వేగంగా కొనసాగుతున్న సభ్యత్వ నమోదు...

విశాలాంధ్ర - టెక్కలి : రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించినటు వంటి టీడీపీ సభ్యత్వ నమోదు కార్య క్రమంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, విమానయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ ఆదేశాలు మేరకు మండలంలో రావివలస పంచాయతీలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరి రావు ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ టిడిపి పార్టీ సభ్యత్వం త్వరగా నమోదు చేసుకోవాలని, పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వం పొందిన వారికి ఐదు లక్షల ఇన్సూరెన్స్ వర్తిస్తునట్లు తెలియజేశారు. గ్రామాలలో టిడిపి సభ్యత్వ నమోదులు సరివేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఎల్.నాయుడు, బడే జగదీష్, ఇప్పిలి జగదీష్, నర్తు కృష్ణారావు, కుంకి భుజంగరావు, మోహన్, మన్మథరావు, తాతారావు, పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమే ధ్యేయం : ఎమ్మెల్యే ఎంజీఆర్

రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

విశాలాంధ్ర - హిరమండలం/పాతపట్నం : బుధవారం పాతపట్నం మండలం తహసిల్దార్ కార్యాల యంలో రైతులకు మినుములు,పెసలు తోపాటు పలు విత్తనాలును పాతపట్నం నియోజకవర్గం శాసన సభ్యులు మామిడి గోవిందరావు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఎం జి ఆర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రైతులను రైతు కూలీలను నట్టేట ముంచిందని, చంద్రబాబు నాయుడు రైతులు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తారని రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.

విజయవంతంగా 'రైజ్' క్యాన్సర్ వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : విశాఖపట్టణం గాంధీ క్యాన్సర్ ఆస్పిటల్ రైజ్ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో బుధవారం నిర్వహించిన క్యాన్సర్ వ్యాధి వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణలో మహిళలకు క్యానర్ స్క్రీనింగ్ పరీక్షల కోసం ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ పి. దేవేంద్ర, 'రైజ్' సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ పుల్లట ప్రవీణ్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నియోజకవర్గంలో కిడ్నీ వ్యాధి పట్టి పీడుస్తుందని, ఇటీవల కాలంలో క్యాన్సర్ వ్యాధి కూడా వేగంగా కోరలు చాస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ, రాష్ట్ర కార్యదర్శులు నందికి జానకిరావు, సాలిన డిల్లీ, కౌన్సిలర్లు కాళ్ళ దిలీప్, ఆశి లీలారాణి, పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు నాగరాజ్ పాత్రో, బత్తిన క్రిష్ణయ్య, ఎమ్డీ జిలానీ, గిన్ని వెంకట్, ఆశి చిరంజీవులు, దడ్డ గిరీష్, కాళ్ళ అర్జునుడు, ఐ-టిడిపి అధ్యక్షుడు సాలిన జగదీష్, సంతోష్, ఎన్.కోటి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానసేవలో యువత..స్ఫూర్తిగా నిలిచిన దుర్గాప్రసాద్

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : కోరాడ.దుర్గాప్రసాద్ అందరిలో స్ఫూర్తినిస్తూ, స్థానిక బొందిలీపురంలోగల ఖ్యాతి వృద్ధా శ్రమంలో బుధవారం తన జన్మదినం సంద ర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మాట్లాడుతూ నా జన్మదినాన, నిస్సహాయ వృద్ధులకు అన్నదానం చెయ్యటం ఆనందంగా ఉందని, నగరంలో ప్రతి నిత్యం ఏదో ఒక సేవలో ఉంటున్న ఉర్లం.శివతేజ, జీల్ ఫౌండేషన్ జాడ సాయి, మదర్స్ లవ్ ఫౌండేషన్ సుప్రజ రౌత్, ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ నంది ఉమా శంకర్ చేస్తున్న సేవలను స్ఫూర్తిగా తీసుకొని ఈ రోజు ఈ మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, వీరితో కలసి సామాజిక సేవలో భాగమౌతామన్నారు. ఈ కార్యక్రమంలో వి. విజయ్, బొట్టా.శంకర్, కలగ.రాజు, కోరాడ.గౌతమ్, నవీన్ ప్రసాద్, ఖ్యాతి వృద్ధాశ్రమం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

9 న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - కొత్తూరు : ఈ నెల 9వ తేదిన మండల పరిషత్ సర్వ సభ్యాసమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ నీరజ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ సవర సావిత్రి అధ్యక్షతన జరగ నున్న ఈ సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించి 30 అంశాలపై చర్చ ఉంటుంది అని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఈ అంశాలన్నింటిపై తగు సమాచారంతో రావాలని అన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

మున్సిపల్ కమిషనర్ రామారావు

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం ప్రజల సమస్యలను పరిష్కరి స్తామని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు . బుధవారం మున్సిపల్ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బుధవారం అర్బన్ హౌసింగ్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురపాలక సంఘ కార్యాల యంలో నిర్వహిస్తున్నామని దీన్ని సద్విని యోగం చేసుకోవాలని. హౌసింగ్ సమస్యలపై గ్రీవెన్స్ ను ఉపయోగించుకోవాలని కోరారు. ఈవారం వివిధ సమస్యలపై 12 అర్జీలు వచ్చాయని వాటిని పరిష్కారం చేస్తామని తెలియజేశారు,

ఉచిత కంటి వైద్యశిబిరం

విశాలాంధ్ర - మందస : జిల్లా అంధత్వ నిర్మూలన సంస్థ సౌజన్యం ఆధ్వర్యంలో శంకర్ పౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే బుధవారం హరిపురం బైరిశెట్టి గున్నయ్య షాపింగ్ కాంప్లెక్సు ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి వైద్యులు శివప్రసాద్ 70మందికి కంటి పరీక్షలు చేసి 20 మందికి కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో క్యాంప్ ఇన్‌చార్జీ టి.రామారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ దోపిడిని నిరోధించుట ఎంతో అవసరం

లయన్ డా॥ ఎం.కె మిశ్రో

విశాలాంధ్ర : ఎల్ఎన్‌పేట : లక్ష్మినర్సుపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణ నందు బుధవారం అంతర్జాతీయ పర్యావరణ దోపిడిని నిరోధించే దినోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ప్రాధానోపాధ్యాయుడు,లయన్స్ క్లబ్ సర్వీస్ చైర్పర్సన్,దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయుకుడు,సీవ్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్,సామాజిక వేత్త,సక్షం జిల్లా కన్వీనర్,ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లయన్ డా॥ఎం.కె మిశ్రో, ఉపాధ్యాయుడు టి.ఉపేంద్ర, విద్యార్థి-విద్యార్థీనీలు పాల్గొన్నారు.

పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమం

విశాలాంధ్ర - పలాస/వజ్రపుకొత్తూరు : అమర వీరుల పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యుడు గోరకల బాలకృష్ణ పిలుపునిచ్చారు. 1969 నవంబర్ 22న శ్రీకాకుళ సాయుధ పోరాట అమరవీరులు తామాడ గణపతి, డాక్టర్ చాగంటి భాస్కరరావులు పోలీసుల బూటకపు ఎదురు కాల్పుల్లో అమరత్వం చెందిన రోజు మర్రిపాడు గణపతి నగర్ లో జరగనున్న శ్రీకాకుళ అమరవీరుల 46వ స్మారక సభను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం వజ్రపుకొత్తూరు మండలం మర్రిపాడు అమరుడు గణపతి నగర్ లో ప్రజా సంఘాలతో కలిసి కరపత్రంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం పోరుబాటలో వందలాది సమర యోధులు అమరుల్కె స్మృతి సంకేతాల్కె నిలిచారనీ అలాంటి విప్లవ పోరాట స్ఫూర్తిని, వర్గ కసిని రగిలించిన దినం నవంబరు 22గా సాయుధ పోరాట చరిత్రలో నిలిచిపోయిందన్నారు. పోరాట అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమం సాగాలనే లక్ష్యంతో ఉద్దానం గ్రామాల్లో ఈ సందర్భంగా న్యూడెమొక్రసీ ఆధ్వర్యంలో పక్షం రోజుల పాటు విప్లవోద్యమ ప్రచార కార్యక్రమాన్ని నేటి నుండి నిర్వహిస్తున్నామన్నారు.జీడి పంటకు గిట్టుబాటు ధర కోసం, ఉద్దానం కిడ్నీ వ్యాధి నివారణ కోసం సమరశీల పోరాటాలను నిర్మించాలని ఆ వైపుగా ప్రజలను సమాయత్తం చేస్తున్నామని బాలకృష్ణ తెలిపారు.శ్రీకాకుళ గిరిజన సాయుధ రైతాంగ పోరాట అమర వీరులకు విప్లవ జోహార్లను అర్పించడమంటే వారు చూపిన పోరాట బాటలో పయనించడమేనన్నారు.శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాట కాలంలో అమరత్వం పొందిన పోరాట వీరుల నెత్తుటి స్మృతికి 46 యేళ్ళు పూర్తవుతున్న సందర్భంగా శ్రీకాకుళం జిల్లా ఉద్యమ నేల ఉద్దానం గణపతి నగర్ లో మర్రిపాడు అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఈ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆరోజే అమరవీరుడు తామాడ గణపతి అమరత్వం పొందిన వర్థంతి రోజని గొరకల వివరించారు. 2024 నవంబర్ 22వ తేదీన ఉదయం 9గంటలకు శ్రీకాకుళ అమరవీరుల 46వ స్మారక సభ జరుగుతుందని తెలియజేశారు. అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థ రద్దు కోసం, సమ సమాజ నిర్మాణం కోసం భారత విప్లవోద్యమ నిర్మాణంలో అశువులు బాసిన అమరవీరులకు జోహార్లను అర్పించడం మనందరి బాధ్యతని అన్నారు. నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరిలోయ ప్రతిఘటనా పోరాట అమరవీరులను స్మరిస్తూ పాల్గొన్న వారంతా నివాళులను అర్పించారు. నేడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి-జనసేన-బిజెపి కూటమి ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన ప్రజా వ్యతిరేక చట్టాలను, నిర్ణయాలను వేగంగా అమలు జరిపేందుకు పూనుకుంటోందని బాలకృష్ణ విమర్శించారు. ఎన్నికలలో ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను అమలుజరపడానికి దృష్టి సాధించడం లేదని ఆరోపించారు. ప్రజలు సంఘటితవడి సమరశీల ప్రతిఘటనా పోరా టాలను నిర్మించడం ద్వారానే ఈ సమస్యల న్నింటికీ పరిష్కారం పొందడం వీలువ డుతుందనేది అమర నేతల ఆచరణ రుజువు చేస్తోందన్నారు. ఆనాడు అమర వీరుడు తామాడ గణపతి నేతృత్వంలో సాగిన పోరాటాలు, అమరులు పైలా వాసుదేవరావు, కుమారన్న, చంద్రక్క, జయక్క తదితర విప్లవ కమ్యూనిస్టు నేతలు సాగించిన పోరాటాలు ఈనేలలో పోరాట చలనశీలతను రగిలిస్తూనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఏఐకెయంయస్ జిల్లా నాయకుడు రాపాక మాధవరావు, పీవోడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, పీవైయల్ జిల్లా కన్వీనర్ సార జగన్, న్యూడెమోక్రసీ సీనియర్ కార్యకర్త జడ్డే అప్పయ్య, ఐఎఫ్‌టియు నాయకుడు పోతనపల్లి మల్లేశ్వరరావు, పలు ప్రజా సంఘాల కార్యకర్తలు గర్తం కామేశ్వర రావు, ఉమాపతి, అప్పారావు, కొల్లి మల్లేష్, దుబ్బ భారికయ్య, రాపాక లచ్చిమయ్య, కొల్లి వరలక్ష్మి పోతనపల్లి వాసు, బుడత మొగలింగం, బొడ్డపాడు అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

అడ్వైజర్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర - జలుమూరు : బుధవారం సారవకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చైర్మన్ మరియు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు అధ్యక్షతన వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణ మూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వైద్యాధికారలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్పిటల్ నందు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కే జయలక్ష్మి,ఎంపీడీవో కృష్ణమోహన్మల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు మరియు కూటమి నాయకులు,కార్యకర్తలు మరియు వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాలకు బ్యాంక్ సేవలు విస్తరించాలి

విశాలాంధ్ర - నరసన్నపేట : గ్రామీణ ప్రాంతాలకు బ్యాంకు సేవలు విస్తరించాలని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. బుధవారం పట్టణంలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ రోజు రోజుకి పట్టణంలో నూతనంగా బ్యాంకులు ఏర్పడుతున్నాయని, బ్యాంకుల వ్యాపారాన్ని పెంచుకు నేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వున్న రైతాంగానికి వ్యవసాయానికి అవసరమైన పరికరాలు, రుణాలు అందించినట్లయితే బ్యాంకుల వ్యాపార లావాదేవీలు ఎక్కువవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి పిఏసియస్ మాజీ అధ్యక్షులు, కింజరాపు హరివరప్రసాద్, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫీల్డ్ జనరల్ మేనేజర్, మనోజ్‌కుమార్ శ్రీవాత్సవ, జోనల్ మేనేజర్, కె.శ్రీనివాస్, మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, వార్డ్ మెంబర్, బతకల సంతోషి, టిడిపి నాయకులు, గొద్దు చిట్టిబాబు, శిమ్మ చంద్రశేఖర్, పీస కృష్ణ, సరివల్లి మధు, పుచ్చల కల్పన, సతివాడ సందేశు తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులను ఆదుకుందాం : శాంతమ్మ పేరిట ఆహార పదార్థాలు, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : నిరాశ్రయులను ఆదుకొనేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని వాకర్స్ ఇంటర్నేషనల్ 102 ఎలక్ట్ గవర్నర్ కొంక్యాన మురళీధర్ అన్నారు. కొంక్యాన శాంతమ్మ 20వ వర్ధంతి సందర్భంగా నగరంలోని గొంటివీధి, ప్రకాష్నగర్ కాలనీ వద్ద ఉన్న నైట్ షెల్టర్లలో నిరాశ్రయులు, నిరుపేదలకు మంగళవారం రాత్రి ఆహార పదార్థాలు, పండ్లు పంపిణీ చేశారు. తన తండ్రి కొంక్యాన గోవిందరాజులు చారిటబుల్ ట్రస్టు తరపున పలుమార్లు భోజన వితరణ చేశామని ప్రభుత్వం నుంచి సహకారమందితే నిరుపేదలకు ఆకలి తీరుతుందన్నారు. ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్ మాట్లాడుతూ సంచార జాతులు, సొంత ఇళ్లు లేనివారు ఎందరో నైటెషెల్టర్లలో చిన్న పిల్లలు, వృద్ధులతో ఉంటున్నారని, ఆహార పదార్థాలు అందక అలమటిస్తున్నారని, వీరికి రేషన్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంక్యాన ట్రస్టు సభ్యులు మంగమ్మ, సరోజ, కొంక్యాన శివశంకర్, డాక్టర్ వినీల, తేజేస్విని, గౌతమ్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఉర్లాం శివతేజ, నంది ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో ఉన్న సమస్యలు పరిష్కారంపై గ్రామ సభ

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలో శాసనం పంచాయతీ కొండభియంపురం గ్రామంలో రీ సర్వే పూర్తి అయిన గ్రామలలో భూ సమస్యల పై బుధవారం గ్రామ సభ నిర్వ హించారు. వివిధ గ్రామాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని కూటమి ప్రభుత్వంలోనే పరిష్కరించుకునేలా చూసుకోవాలని ఈ సభలో నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బందావు అప్పన్న,దాసరి జీవనరావు,రాపాక మల్లేష్, దాసరి నాగేష్, దాసరి అప్పన్న, బొమ్మాలి సురేష్ పాల్గొన్నారు.

ప్రాణాలు కాపాడిన ప్రభుత్వ వైద్యుడు ప్రధానో...

విశాలాంధ్ర - టెక్కలి : స్థానిక జిల్లా ఆసుపత్రిలో మంత్రి ఆదేశాలతో సేవలు మెరుగుగా జరుగుతున్నాయని అనడానికి ఇదే ఒక నిదర్శనం. బుధవారం మద్యం మత్తులో పీక కోసుకున్న ఒక వ్యక్తి కొనఊపిరితో జిల్లా ఆస్పత్రికి తీసుకువచ్చారు. వెంటనే సీనియర్ శాస్త్ర చికిత్స నిపుణులైన వైద్యులు దామోదర్ ప్రధానో ఎంతో సాహసోపేతంగా శాస్త్ర చికిత్స చేసి అతని ప్రాణాల్ని నిలబెట్టారు. వెంటనే స్పందించి చికిత్స అందించి ఆ వ్యక్తి ప్రాణాలను కాపాడినందుకు బంధువులు డాక్టర్ ప్రధానో కి ధన్యవాదాలు తెలిపారు.

ఆలయ మండప నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం బారువ గ్రామంలో వెలసిన శ్రీకోటిలింగేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఆలయ మండపానికి ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ బుధవారం శంకుస్థాపన చేశారు. పండితుల వేద మంత్రాల నడుమ పూజా కార్యక్రమాలు చేపట్టి మండపం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ధర్మకర్త సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ ఇటువంటి పవిత్రమైన కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టమని అన్నారు. గ్రామ టీడీపీ నాయకుడు మడ్డు కుమార్‌తో పాటు గ్రామస్తులు, అర్చకులు పాల్గొన్నారు.

బెల్ట్ షాప్ అమ్మకాల్లో తగ్గేది లే అనే వార్తకు అధికారులు స్పందన

విశాలాంధ్ర - జలుమూరు : బెల్ట్ షాప్ అమ్మకాల్లో తగ్గేదే లే విశాలాంధ్ర పత్రికలో వెలువడిన వార్త పై సంబంధిత ప్రొహిబిషన్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు బుధవారం జలుమూరు మండలం రైల్వే స్టేషన్ లో బెల్ట్ దుకాణం పై దాడులు నిర్వహించారు. ఇక్కడ అమ్మకం చేస్తున్న వ్యక్తిని కస్టడీలోకి తీసుకొని ఏడు బాటిల్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు కోటబొమ్మాళి ఎక్సైజ్ శాఖ సబ్‌ఇన్స్‌పెక్టర్ కళ్యాణి తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎటువంటి అనుమతులు లేకుండా బెల్ట్ షాపులు నడుపుతే చట్టరీత్యా చర్యలు ఉంటాయని ఆమె అన్నారు. ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టకూడదని అని ఆమెసూచించారు. ఏడు బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని గిరి అనే వ్యక్తిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

17న శ్రీముఖలింగంలో బాలియాత్ర..

విశాలాంధ్ర,పలాస: ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలింగంలో వంశధార నదీ తీరాన ఈ నెల 17న బాలియాత్ర నిర్వహించాలని యాత్ర నిర్వాహకులు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరారావు, డాక్టర్ హెచ్.వి.దొర, డాక్టర్ ఎస్. జగదీష్, బి.శ్రీరామ్, బి.జనార్ధన రావులు తెలిపారు. ఈ మేరకు శ్రీముఖలింగంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఏర్పాట్లు పరిశీలించారు. కార్తీక పౌర్ణమి మరుసటి రోజున వంశధార నదిలో దీపాలు విడిచి పెట్టే ఉత్సవం(బాలి యాత్ర) పక్కాగా నిర్వహించేందుకు ఆలయ అర్చకులు, భక్తులు, నిర్వహణ కమిటీ తో కలిసి ముందుకొచ్చారు. సుమారు ఐదు వేల సంవత్సరాలు క్రితం కళింగ రాజ్యంలో బాలి అనే దీవికి వెళ్లి దీపాలు విడిచి పెట్టేవారని, దీంతో వారి నౌకా వ్యాపారం విజయవంతంగా ముగించుకొని తిరిగి వచ్చేవారని చరిత్రలో ఉందన్నారు. కార్యక్రమంలో ప్రజలు అంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గత చరిత్ర: ప్రపంచానికి సముద్రయానం తెలియని రోజుల్లో 5 వేల సంవత్సరాల పూర్వం మన పూర్వీకు లైన కళింగులు తమ నౌకలపై సరుకులతో తూర్పు ఆగ్నేయ దేశాలైన ఇండోనేసియా, మలేషియా, జావా, సుమిత్ర, సింగపూర్, శ్రీలంక, చైనా తదితర దేశాలకు వ్యాపార కోసం ఇండోనేషియాలోని బాలి ద్వీపానికి వెళ్లి అక్కడ దీపాలు విడిచి పెట్టడానికి బయలుదేరే వారు. అలా బయలు దేరిన మన కలింగులు క్షేమంగా వెళ్లి లాభాలతో తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ ఈ ప్రాంత మహిళలు కార్తీక పౌర్ణమి తదుపరి విదియ రోజున ఈ యాత్ర చేసేవారు. వేల ఏళ్ల చరిత్ర ను మననం చేసుకొని ఆ ఆచారాన్ని కొనసాగించదానికి శ్రీముఖ లింగం వంశధార నదీ తీరంలో ఈ నెల 17న ఈ యాత్ర చేస్తున్నట్లు చెప్పారు. ఘాట్లు ఏర్పాటు: భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఖరావేలు, అనంతపద్మ నాభం, భానుమతి, శృతయుధ పేర్లతో ప్రత్యేక ఘాట్ లు ఏర్పాటు చేయడంతో పాటు షామియానాలు, త్రాగునీరు, అల్పాహారం వంటివి ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అనంతపురంలో ఆధ్యాత్మిక సౌరభం..నేటి నుంచి వేదగాయత్రి మహాదేవ యజ్ఞం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మండలం తురకశాసనాం పంచాయతీ అనంతపురం గ్రామం ఆధ్యాత్మిక సౌరభానికి వేదికగా నిలిచింది. పవిత్ర మహేంద్రతనయ నది ఒడ్డున వెలసిన ఈ గ్రామంలో గురువారం నుంచి 9 రోజుల పాటు శ్రీవేద గాయత్రి మహాదేవ యజ్ఞాన్ని వైభవంగా నిర్వహించేందుకు గ్రామస్తులు నిర్ణయించారు. 1994 నుంచి మొదలుకుని ఈ గ్రామంలో లోకకల్యాణం, విశ్వశాంతి, వాతావరణ పరిశుద్ధి వంటి మహోన్నత లక్ష్యంతో ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రతి ఐదేళ్లకొకసారి పవిత్ర కార్తీకమాసంలో ఇటువంటి మహా యజ్ఞాన్ని నిర్వహించడం గొప్ప విశేషం. ఇప్పటి వరకు ఆరు పర్యాయాలు మహా యజ్ఞాలను ఇదే గ్రామంలో ఎంతో వైభవంగా నిర్వహించి ప్రస్తుతం 7వ మహా యజ్ఞానికి గురువారం అంకురార్పణ చేస్తున్నారు. గాయత్రి మహాయజ్ఞాల నిర్వహణలో ఎంతో అనుభవజ్ఞులైన తెనాలికి చెందిన ఆర్య సమాజ ప్రచారకులు మాఘం కృష్ణమూర్తిశాస్త్రి ఆధ్వర్యంలో అలాగే కుమారి నళిని ఆర్య వేద శ్రావణ ఆర్య, కళ్యాణ రవీంద్రనాథ్ ఆర్య, మోతుకురి సాంబశివయ్య ఆర్య తదితర ఆర్య సమాజ ప్రముఖుల సమక్షంలో ఇటువంటి క్రతువు నిర్వహణకు గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు చేశారు. గ్రామాన్ని సుందరంగా అలంకరించారు. గ్రామం మధ్యలో యజ్ఞశాలల నిర్మాణంతో, పచ్చని పందిళ్లలో అనంతపురం గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఇటువంటి పవిత్ర మహాయజ్ఞాన్ని ప్రారంభించేందుకు మాజీ మంత్రివర్యులు గౌతు శ్యామసుందర శివాజీ, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజదరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, ప్రముఖ పారిశ్రామికవేత్త జీకే నాయుడు దంపతులను ఆహ్వానించారు. ఈ మహాయజ్ఞం సందర్భంగా గ్రామంలో గురువారం నుంచి ఈ నెల 15వ తేదీ శుక్రవారం వరకు యజ్ఞంలో పాల్గొనేందుకు విచ్చేసిన వేలాది మందికి నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గాయత్రి మహా యజ్ఞ కమిటీ తెలిపింది. మహాయజ్ఞానికి విచ్చేసే భక్తులు యజ్ఞం నందు వాడేందుకు నెయ్యి, కర్పూరం, ఎండు ఖర్జురం, ఎండు కొబ్బరి, జీడిపప్పు, లవంగి, యాలకులు, నవధాన్యాలు, జాజీపత్రి, ఎండు కిస్‌మిస్ మొదలగు సామాగ్రి సమర్పించుకోవచ్చని కమిటీ సభ్యులు తెలిపారు.